# సిఎం అయ్యాక కూడా అదే ఏడుపా..?



**కెసిఆర్‌కు, గజ్వేల్‌కు ఉన్నది తల్లీ పిల్లల పేగుబంధం**

**ఒకప్పుడు ఆత్మహత్యలకు పాల్పడే ప్రాంతంగా ఉండేది**

**ఇవాళ గజ్వేల్‌లో బంగారమోలె పంటలు పండుతున్నాయి**

**రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హాట్ కామెంట్స్**

**గజ్వేల్, మార్చి 24 సిరి న్యూస్:**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిల్లర రాజకీయాలకు, దిగజారుడు, దివాళా కోరు రాజకీయాలకు పాల్పడుతున్నారని మాజీమంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఆరోపించారు. గజ్వేల్ లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. రేవంత్ రెడ్డిపై హాట్ కామెంట్స్ చేశారు. హరీష్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్కి గజ్వేల్‌కు ఉన్నది తల్లీ పిల్లల పేగుబంధ మని, కేసీఆర్ గజ్వేల్‌ను తెలంగాణలో ఇతర పట్టణాలకు ఆదర్శంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఒకప్పుడు గజ్వేల్ అంటే కక్షలు, కుట్రలు, భౌతిక దాడులు, పోలీస్ కేసులు ఉండేవని, కేసీఆర్ వచ్చిన తర్వాత గజ్వేల్‌ను ప్రేమ, అభిమానాలకు, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా తీర్చి దిద్దారని చెప్పారు. గజ్వేల్‌లో అనునిత్యం అభివృద్ధి, సేవా కార్యక్రమా లను కొనసాగించారని, దేశ ప్రధానమంత్రిని కూడా గజ్వేల్‌కు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ దేనని స్పష్టం చేశారు.కేసీఆర్ ప్రతి ఇంట్లో మిషన్ భగీరథ నీళ్లతో అక్కా చెల్లెళ్లను పలకరిస్తున్నారని, కానీ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మిషన్ భగీరథ నీళ్ల కు కోత పెట్టిందని మండిపడ్డారు. గతంలో మొదటి అంతస్తుకు నీళ్లొచ్చేవి అని, ఇవాళ నీళ్లే సరిగ్గా రావడం లేదన్నారు. ఒకప్పుడు గజ్వేల్ రైతులు సాగునీరు లేక, కరెంటు లేక, ఉన్న భూములకు ధరల్లేక ఆత్మ విశ్వాసం కోల్పో యి, ఆత్మహత్యలకు పాల్పడే ప్రాంతంగా ఉండేదని, కేసీఆర్ కృషితో ఇటు మల్లన్నసాగర్, అటు కొండపోచమ్మ సాగర్, గలగల పారే గోదా వరి జలలతో ధాన్యలక్ష్మి తాండవం చేస్తున్నదని, ఇవాళ గజ్వేల్‌లో బంగారమోలె పంటలు పండుతున్నాయని తెలిపారు. ఎకరం 4, 5 లక్షలు లేని భూముల ధరలు 1 కోటి నుంచి 4 కోట్ల వరకు పెరి గాయని, కానీ ఇవాళ రేవంత్ రెడ్డి దరిద్రపు పాలన వల్ల గజ్వేల్‌లో ధనలక్ష్మి మాయమైపోతున్నదని, భూముల ధరలు పడిపోతున్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక ఎవరికన్నా ఆపద ఉండి అమ్ముకుం దామంటే, కొనే దిక్కు లేకుండా అయిపోయిందని అన్నారు. కేసీఆర్ రాకముందు గజ్వేల్‌లో పాఠశాలలు పాత బూత్ బంగ్లాలవలె ఉండేవని, కానీ కేసీఆర్ గజ్వేల్‌ను బ్రహ్మాండమైన ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చిండని చెప్పారు. గజ్వేల్‌లో జరిగిన అసాధారణ ప్రగతిలో కేసీఆర్ కనపడుతారని, గజ్వేల్‌కు కలగానే మిగిలిన రైలును తెచ్చింది కేసీఆరే నని, ఎరువులు దింపే రాక్ పాయింట్ ను పెట్టించాడని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇవాళ చిల్లర మాటలు, కుళ్లు మాటలు మాట్లాడుతు న్నారని, ఆయన పాలనలో గజ్వేల్‌కు ఒక్క రూపాయి పని అయినా జరిగిందా చెప్పాలన్నారు. కేసీఆర్ మంజూరు చేస్తే, టెండర్లు అయి, నడుస్తున్న రూ. 181 కోట్ల రూపాయల పనులు రేవంత్ రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ గజ్వేల్‌ను కండ్లల్లో పెట్టుకున్నాడని, గజ్వేల్ అభివృద్ధి మీద ఏడ్చినవు.. కుళ్లినవు.. ఇవాళ సీఎం అయ్యాక కూడా అదే ఏడుపు ఎందుకని ప్రశ్నించారు. కేసీఆర్ గర్జిస్తేనే మల్లన్నసాగర్ గేట్లు తెరిచాడని, రేవంత్ రెడ్డి పరిపాలనలో తెలంగాణ జనం అల్లాడుతున్నారని హరీష్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## బీజేపీ ఎమ్మెల్సీలకు అభినందన సభ

**సంగారెడ్డి,మార్చి 24 ( సిరి న్యూస్ )**



తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్ల ఇద్దరు అభ్యర్థులు గెలిచిన సందర్భంగా గెలిచిన అభ్యర్థులకు సంగారెడ్డి జిల్లా బిజెపిశాఖ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి గారు మాట్లాడు తూ ఈ గెలుపు కార్యకర్తలకు అంకితం ఇస్తున్నాం అని అన్నారు,ఎన్ని కల సందర్భంగా సంగారెడ్డి జిల్లా కి తక్కువ సమయం ఇచ్చిన కూడా ఇక్కడ వున్నటువంటి కార్యకర్తలు అందరు వారే ఎమ్మెల్సీలుగా భా వించి ఇక్కడ పని చేశారని ఎన్నికల కౌంటింగ్ సమయంలో బ్యాలెట్ బాక్సుల్లో అధికార పార్టీని కేవలం సింగిల్ డిజిట్ కే పరిమితం చేసి నా మెజారిటీని అమాంతం పెంచిన ఘనత ఇక్కడి కార్యకర్తకు దక్కిందని మీకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చి మీ అందరి రుణం తీర్చుకుంటానని అన్నారు.రాబోయే రోజు ల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ అందరి గెలుపు బాధ్యత తీసుకుని అందరికీ ప్రజాప్రతినిధులుగా చేసేందుకు కృషి చేస్తా అని అన్నారు.

## కోర్టు భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

**జిన్నారం, మార్చి 24 సిరి న్యూస్**



జిన్నారం మండలం కేంద్రంలో నాలుగు పోలీస్ స్టేషన్లను మూడు మండలాలను కలుపుకొని జూనియర్ సివిల్ జడ్జి –కామ్– జ్యూడిషల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును మంజూరు చేయడం జరిగింది. అలాగే గతంలో కోర్టుకు వెళ్లాలంటే దాదాపు 50 కిలోమీటర్లు ప్రయాణించి కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది.. అది దృష్టిలో ఉంచుకొని జిన్నా ం మండల కేంద్రంలో నూతన కోర్టును మంజూరు చేయడం జరి గింది. కేసులతో ఇబ్బంది పడుతున్న వారికి దూర ప్రయాణాల చేయ లేక ఇబ్బంది పడుతున్న వారికి మేలు జరగనుంది. సోమవారం కోర్టు భవన నిర్మాణపనులకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్ర మంలో సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి. నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్అ, ద్వకేట్లు శ్రీనివాస్ గౌడ్, ప్రకాష్, ఎ. శ్రీనివాస్, సత్యనారాయణ, బాలకిషన్ సుధాకర్, ప్రతాప్ రెడ్డి రాజిరెడ్డి ఎర్రవల్లి ప్రవీణ్ వర్ల నరేష్ యాదగిరి కంది ప్రవీణ్.వెంకటేష్, అశోక్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.ద

## మాజీ కౌన్సిలర్ ఇలియాజ్ షరీఫ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**సదాశివపేట మార్చి 24.(సిరి న్యూస్)**



పిట్లలకేరిలో 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఇలియాజ్ షరీఫ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు న్యాయవాది, మన్ బీన్ వ్యవస్థాపకులు ఎం ఏ ముఖీమ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఏ ముఖీం, ఇలియాజ్ షరీఫ్ వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ ముస్లింలకు అతిముఖ్య మైందని, రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు సోదరీమణులు ఉపవాస దీక్షలు చేపట్టి వారి యొక్క అల్లాకు భక్తిశ్రద్ధలతో ప్రార్థించడం జరుగుతుందన్నారు.

## పరిశ్రమల కార్మికులపై రాజకీయం వద్దు

**హత్నూర మార్చి 24 సిరి న్యూస్**



పరిశ్రమల కార్మికులపై రాజకీయం వద్దని మాజీ ఉప సర్పంచ్, జిల్లా నాయకులు కాసాల విఠల్ అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కార్యా లయం ప్రజావాణిలో వినతి పత్రాలు అందజేసి మాట్లాడారు. బోర్పట్ల గ్రామ పంచాయతీ శివారి ఎపిటోరియా (అరబిందో) యూనిట్ వన్ పరిశ్రమలో గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామస్తులు పనులు చేసు కుంటూజీవనోపాధి పొందుతుందన్నారు. అలాంటి కార్మికులపై కొందరు వ్యక్తులు రాజకీయ సాలాభం కోసం కార్మికుల కొట్ట కూడదని ఆవేదన వ్య క్తం చేశారు. పరిశ్రమ యాజమాన్యం కబ్జాలు అక్రమ కట్టడాలు నిర్మా ణాలుచేపడితే గ్రామ పంచాయతీ తీర్మానాలు పరిశీలించి చర్యలు తీసుకో వాలని తెలిపారు. పరిశ్రమతో నష్టాలు లాభాలు ఉన్నాయని గ్రామపంచా యతీకి పన్నులు చెల్లిస్తున్నారని అంతేకాకుండా సి ఎస్ ఆర్ ఫండ్స్ తో పలుఅభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని గుర్తు చేశారు. సంబంధిత అధి కారులు పూర్తిస్థాయిలో పరిశీలించిగ్రామస్తుల అభిప్రాయం మేరకు చర్య లు తీసుకోవాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు.

## జిన్నారం ఎస్సీ కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

**జిన్నారం, మార్చి 24 సిరి న్యూస్**
జిన్నారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్య సమస్య లోపాలతో స్థానికులు పుదూరి సుధాకర్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసిన ఎస్సీ కాలనీలో మాత్రం సమస్యలు పట్టించుకోకపోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక అధికారులు కాలనీ పై దృష్టి కేంద్రీకరించి పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించే విధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.